క్లుప్తంగా

నూతన పంచాంగం ఆవిష్కరణ



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మంగాంధీచౌక్: స్తంభాద్రి పురోహిత సంఘం ఆధ్వర్యాన రూపొందించిన విశ్వావసు నామ సంవత్సర నూతన పంచాంగాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. శుక్రవారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. పేద బ్రాహ్మణ పురోహితుల శుభకార్యాల నిర్వహణకు కల్యాణ మండపం నిర్మిస్తామని తెలిపారు. స్తంభాద్రి పురోహిత సంఘం అధ్యక్షుడు ప్రసాద్‌శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాధు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళి, కార్పొరేటర్ విజయనిర్మల, సంఘం కార్యదర్శి సాయినాథ శర్మ, దుర్గాప్రసాద్‌శర్మ, రామ్మోహన్‌శర్మ, వెంకటేశ్వరశర్మ, శ్రీనివాస్‌శర్మ, శ్రీధర్ శర్మ, సైదాబాబు, ప్రసన్న కృష్ణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఖమ్మంకు చెందిన జంగిపెల్లి మహేశ్వర రావు నియమితులయ్యారు. కమిటీ జాతీయ చైర్మన్ మామిడి సుదర్శన్, రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్యల ఆదేశాల మేరకు శుక్రవారం రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కొర్నేల్ నియామకపత్రం అందజేశారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు..

కామేపల్లి: విద్యార్థులు పరీక్షల వేళ ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ అన్నారు. మండలంలోని పొన్నేకల్ ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో రికార్డులు పూర్తి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హెచ్‌ఎం లిలావినోద, నాగన్న, సీఆర్‌పీ రమేశ్ పాల్గొన్నారు.

'ముస్లింలపై చిన్నచూపు..'

ఖమ్మం మామిళ్లగూడెం: రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చే తోఫాను ఇవ్వకుండా ముస్లింలకు అన్యాయం చేసిందని ఇన్సాఫ్ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు షేక్.సైదా అన్నారు. శుక్రవారం నిజాంపేటలో యాకుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారే కాని కాంగ్రెస్ ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు భారత రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. ఈ సమావేశంలో సమద్, జానీ, అస్లాం, షేక్.యూసూబ్, షేక్.రషీద్, గౌస్‌మీయా, నయీం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలి

రఘునాథపాలెం: కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం రఘునాథపాలెంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలంలో ఐదు అంతస్తుల భవనం కూలి చనిపోయిన ప్రతీ కార్మికుడికి ప్రభుత్వం ద్వారా రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. నాయకులు పసుపులేటి నరసింహారావు, ముఖేష్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: మండలంలోని కామంచికల్ పంచాయతీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు సీసీ రోడ్ల నిర్మాణానికి సుడా నిధుల నుంచి రూ.40లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్, సీపీఐ నాయకులు తెలిపారు. శుక్రవారం పంచాయతీలోని పలు అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. కామంచికల్ శ్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరుపై మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

డీటీకి వినతి

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యాన డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరావు, కొమ్ము శ్రీను, దాసరి మహేందర్, కొమ్ము నాగేశ్వరరావు, నెర్సుల వెంకటేష్ ఎస్.రాము, సుధాకర్, గురవయ్య పాల్గొన్నారు.

మిగిలింది మూడు రోజులే..

రూ.16.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు

- ముంచుకొస్తున్న ఆర్థిక సంవత్సరం గడువు
- 404 పనులకు 255 మాత్రమే పూర్తి
- పనులు పూర్తికాకపోతే నిధులు వెనక్కి
- నాణ్యతపై అనుమానాలెన్నో..



కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

రఘునాథపాలెం: ఉపాధి హామీ పథకంలో భాగంగా కోట్లాది రూపాయలతో మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు చేపట్టారు. ఈనేపథ్యాన ఈ నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగింపునకు చేరుకోవడంతో పనులు పూర్తవుతాయో లేదోనని ఉత్కంఠ నెలకొంది. పనులు పూర్తికాకపోతే వచ్చిన నిధులు రద్దయ్యే అవకాశం ఉండడంతో అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. సాధ్యమైనంత వరకు పనులు పూర్తి చేసేలా కుస్తీ పడుతున్నారు.

రూ.16.50 కోట్లతో పనులు..

మండలంలో మొత్తం 404 అభివృద్ధి పనులకు గాను రూ.16.50 కోట్ల అంచనాలతో పనులు మొదలు పెట్టారు. వాటిలో సుమారు రూ.3కోట్లకు పైగా డ్రెయిన్ల నిర్మాణ పనుల్లో మార్పు చేసి వాటిని కూడా సీసీ రోడ్ల నిర్మాణాలు నిర్మించాలని తలంచి ఉన్నతాధికారులకు పంపారు. కానీ అనుమతి ఇంత వరకు రాలేదని తెలిసింది. మొత్తం పనుల్లో సుమారు రూ.9.15కోట్లతో 255 పనులు పూర్తి చేసినట్లు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. మార్పు కోసం పంపిన పనులు కాకుండా మిగిలిన పనులను ఈనెలాఖరు కల్లా పూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నారు.

నాణ్యతపై అనుమానాలు..

ఆర్థిక సంవత్సరం ముగిస్తుందని ఆఘమేఘాలపై చేపడుతున్న సీసీ రోడ్ల నాణ్యతపై కూడా అనుమానాలు లేకపోలేదు. 404 పనులు మంజూరు అయినప్పటికీ ఇప్పటి వరకు 255 పనులు పూర్తి చేసినట్లు ఇంజనీర్లు చెబుతున్నారు. మిగిలిన పనులకు మూడు రోజులే ఉండడంతో ఎన్ని పనులు పూర్తవుతాయో వేచి చూడాలి. డ్రెయిన్ల నిర్మాణానికి మంజూరైన పనుల్లో సీసీ రోడ్లకు మార్పు చేస్తూ చేసిన ప్రతిపాదనలు రాకపోతే ఆ మొత్తం నిధులు సైతం మురిగిపోయే అవకాశం ఉంది.

నాణ్యతలో రాజీలేకుండా పనులు

ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న రోడ్ల నిర్మాణాల నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేయిస్తున్నాం. ప్రభుత్వ నామ్స్ ప్రకారం పనులు సాగుతున్నాయి. ఈ నెల 31తో ఆర్థిక సంవత్సరం ముగిస్తుండడంతో సాధ్యమైనంత వరకు పనులు పూర్తి చేసేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచాం.

– చిరంజీవి, ఏఈ, రఘునాథపాలెం

మట్టి రోడ్లు సీసీ రోడ్లుగా..

సీసీ రహదార్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు రావడంతో చాలా గ్రామాల్లో గతంలో మట్టి రోడ్లుగా ఉన్న రహదారులన్నీ సీసీ రోడ్లుగా మారుతున్నాయి. మండలంలో అత్యధికంగా తండాలు ఉండడంతో వాటి పరిధిలో ఉన్న చిన్న రోడ్లు, లింక్ రోడ్లు ఏ చిన్న చికును పడినా రోడ్డుపై నీరు చేరి చిత్తడిగా మారి నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. కానీ ఈ రోడ్ల నిర్మాణాలతో రానున్న వర్షాకాలంతో అంతర్గత రహదారులు సీసీలుగా మారనున్నాయి.



సీసీ రోడ్డు నిర్మాణం

ఎల్‌ఆర్‌ఎస్ తిప్పలు..



కేఎంసీ కార్యాలయంలో క్యూ కట్టిన దరఖాస్తుదారులు



ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపల్ కార్యాలయంలో..

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంరూరల్: లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్‌ఆర్‌ఎస్)కు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు రాయితీ గడువు మరో మూడు రోజుల్లో ముగియనుండడంతో దరఖాస్తు చేసుకున్న స్థల యజమానులు కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. ఆది, సోమవారం ప్రభుత్వ సెలవుదినాలు కావడంతో శుక్ర, శనివారాల్లోనే రూ.1,000 చెల్లించి దరఖాస్తు చేసుకున్న యజమానులు ఫీజు చెల్లించేందుకు పోటెత్తుతున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సర్వర్ మొరాయించడంతో ఎల్‌ఆర్‌ఎస్ సేవలు నిలిచిపోవడంతో దరఖాస్తుదారులు ఆందోళనలో ఉన్నారు. ఈనేపథ్యాన ఖమ్మం మున్సిపాలిటీలో 4,407 దరఖాస్తులకు గాను రూ.25.5 కోట్లు ఫీజు చెల్లించారు. ఫీజు ఇంటిమేషన్ ఇచ్చిన దరఖాస్తుల్లో ఇంకా 15,633 దరఖాస్తులు ఫీజు చెల్లించాల్సి ఉంది. అలాగే ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో మొత్తం 13 వేల పైచిలుకు ఎల్‌ఆర్‌ఎస్ చేయించుకోవడానికి గతంలో దరఖాస్తులు రాగా ఇప్పటివరకు సగం కూడా పూర్తికాలేదు. కాగా, రాయితీ గడువు పొడిగింపుపై ఎలాంటి ఆదేశాలు రాలేదని కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు.

రాయితీ గడువు పెంచండి..

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్‌ఆర్‌ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్) స్కీమ్ 25 శాతం రాయితీ గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను ప్రతీ దరఖాస్తుదారుడిని తెలియజేయాలని, చెరువుశిఖం, ప్రభుత్వ, మున్నేరు బఫర్ జోన్ల భూములు, వాగులు వద్ద వేసిన వెంచర్లకు సంబంధించిన దరఖాస్తుల పరిస్థితిపై కమిషనర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సుదర్శన్, వెంకట్రావు, నాగులుమీరా, ఇమామ్, రమేష్, మెహరున్నీసా బేగం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉద్యమంపై నిర్బంధం ఆపాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా పంజాబ్‌లో జరుగుతున్న రైతు ఉద్యమంపై నిర్బంధం ఆపాలని, ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు అవుల వెంకటేశ్వర్లు, ఎస్‌కె మీరా, దుగ్గి కృష్ణ, తోట వెంకటరెడ్డి, కుసుపూడి మధు, బాణాల శ్రీనివాసరావు, బోడేపూడి వీరభద్రం, మేరుగు సత్యనారాయణ, ఎర్రా శ్రీనివాసరావు, బద్దెల వెంకయ్య, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల నిరసన..

ఖమ్మం మామిళ్లగూడెం: సత్తుపల్లిలో ఓ గిరిజన యువతిని ప్రేమ, పెళ్లి పేరుతో శారీరకంగా వాడుకుని వివాహానికి తిరస్కరించిన నిఖిల్‌తో పాటు అతడి కుటుంబసభ్యులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట వీరమాత సావిత్రిబాయి పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యాన మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి బాధితురాలి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ, కార్యదర్శి స్పందన మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల పువ్వాడ ఉదయనగర్‌లో సంగ పంగా అలియాస్ పందుల లక్ష్మిను అక్కడ మాజీ సర్పంచ్ సోదరుడు నరసింహారావు చేసిన మోసంపై కూడా ఫిర్యాదు చేశామని, అయినా ఇప్పటివరకు బాధితురాలికి న్యాయం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అధికార ప్రతినిధి త్రివేణి, జిల్లా గౌరవ సలహాదారులు లక్ష్మి, ప్రమీల, ఝాన్సీ, లలిత ,శ్రీదేవి, సంధ్య, సుభద్ర, లక్ష్మీబాయి, నాగేంద్ర, విజయలక్ష్మి, రమణి, జ్యోతి, సుజాత, శ్వేత, సృజన, కవిత తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువకుడి వీరంగం

నేలకొండపల్లి: మతిస్థిమితం లేని ఓ యువకుడు బాలుడిని కింద పడేసి పైన కూర్చోవడమే కాక అడ్డొచ్చిన వృద్ధురాలిపైనా దాడి చేశారు. మండల కేంద్రానికి చెందిన మతిస్థిమితం లేని ఎం.శేఖర్ శుక్రవారం అదే వీధికి చెందిన వీసం రమ మనవడు 18నెలల బాలుడు సిద్ధు ఆడుకుంటుండగా కింద పడేయడమే కాక పైన కూర్చుని చాక్‌తో చంపుతానని బెదిరించాడు. అదే సమయాన వృద్ధురాలు కుమ్మరికుంట్ల కౌసల్య అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆమె గొంతుపై చాక్‌తో గాయపరచగా స్థానికులు శేఖర్‌ను అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

ఖమ్మం మామిళ్లగూడెం: పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ మృతిపై క్రైస్తవ సంఘ నాయకులు వేర్పుల కిషోర్, పల్లా కిషోర్‌ల ఆధ్వర్యాన శుక్రవారం ఖమ్మం చర్చి కాంపౌండ్ సర్కిల్‌లో కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెడ్ సుధాకర్, తోక ప్రవీణ్, హెలెన్, పరిమళ, సూర్య, పోగు మేరీ, అన్నమ్మ, మార్టిన్, లూథర్ జోషి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

కూసుమంచి/నేలకొండపల్లి: కూసుమంచి, నేలకొండపల్లి మండల కేంద్రాల్లో శుక్రవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. తహసీల్దార్లు కరుణశ్రీ, మాణిక్‌రావు, ఎస్సై నాగరాజు, మార్కెట్ చైర్మన్ వి.సీతారాములుతో పాటు తుంబూరు దయాకర్‌రెడ్డి, వంగవీటి నాగేశ్వరరావు, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బొందయ్య, ఎం.డీఅహ్మద్ అలీ, ఎం.డీ.హఫీజుద్దీన్, నజీర్, వాజిద్, రంజాన్ అలీ, హమీద్ పాల్గొన్నారు.

- **ఖమ్మంమయూరిసెంటర్:** ఖమ్మం ఖిల్లా బజార్‌లో ముస్లింలకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బీఆర్‌ఎస్ నాయకుడు గుండాల కృష్ణ పాల్గొని మాట్లాడారు. నెల పాటు ముస్లింల కఠోర ఉపవాస దీక్షలతో కొనసాగే రంజాన్ మాసం దానధర్మాలకు నెలవుగా నిలుస్తుందని తెలిపారు.

కమిషనర్ పర్యటన

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్యనగర్ 2లో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈనెల 25న 'సాక్షి'ఆధ్వర్యాన ఫోన్ ఇన్ నిర్వహించగా.. కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు అక్కడి సమస్యలను నేరుగా తెలుసుకుని ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదిత్యనగర్ 2లో వీధిలైట్లు, సీసీ రోడ్లు లేవని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మురుగు తొలగించారు



డ్రెయినేజీని శుభ్రం చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని నిజాంపేట ప్రాంతంలోని డ్రెయినేజీల్లో పేరుకుపోయిన మురుగును తొలగించారు. శుక్రవారం 'సాక్షి'లో 'మురుగు తొలగించేదెవరు..?'అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి కేఎంసీ శానిటేషన్ అధికారులు స్పందించారు. ఈమేరకు డ్రెయినేజీలను శుభ్రం చేయించి వ్యర్థాలను బయటకు తరలించారు.

కేఎంసీ సమాచారం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో వేసవిని దృష్టిలో పెట్టుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

- 45వ డివిజన్ స్టేషన్ రోడ్డులో బాలాజీ బార్ ఆధ్వర్యాన రోడ్డు మీద గార్బేజ్ డంప్ చేసినందుకు మున్సిపల్ అధికారులు రూ.2వేల జరిమానా విధించారు. అలాగే రోడ్డు మీద చెత్త వేసిన ఫొటో ఫ్రేమ్‌వర్క్ షాపు, పాన్‌షాపు వారికి రూ.1000 చొప్పున జరిమానా విధించారు.
- పాత కలెక్టరేట్ భవనం ఎదుట చెట్టు కొమ్మలు విరిగి రోడ్డు, ఫుట్‌పాత్‌పై పడడంతో డీఆర్‌ఎఫ్ సిబ్బంది వాటిని తొలగించి రోడ్డు, ఫుట్‌పాత్‌ను శుభ్రం చేశారు.
- ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ రాయితీకి మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. ప్రతి డివిజన్‌లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కేఎంసీ సిబ్బంది అందుబాటులో ఉంటారని అధికారులు తెలిపారు.

'విన్‌ఫీల్డ్'లో కల్చర్ ఫెస్ట్



కల్చర్ ఫెస్ట్‌లో చిన్నారులు, యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని విన్‌ఫీల్డ్ హైస్కూల్‌లో పాఠశాల కల్చర్ ఫెస్ట్–2025ను శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన పండుగలు, వస్త్రధారణ, ఆహార పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో జోనల్ అధికారి ఆరా

నేలకొండపల్లి: మండలంలోని సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని తోటి విద్యార్థులతో గొడవ పడుతుందని సబ్జెక్ట్ టీచర్‌కు కొందరు విద్యార్థులు చెప్పడంతో విద్యార్థినిని శుక్రవారం మందలించారు. దీంతో ఆ విద్యార్థిని సమాచారం మేరకు కుటుంబసభ్యులు టీచర్‌ను నిలదీయడంతో పాటు ప్రిన్సిపాల్‌ను ఫోన్‌లో ప్రశ్నించి జోనల్ అధికారి స్వరూపరాణికి ఫిర్యాదు చేశారు. ఈమేరకు జోనల్ అధికారి ఘటనపై ఆరా తీశారు.

బాలబాలికల సంరక్షణకు కృషి చేద్దాం



సమావేశంలో పాల్గొన్న అధికారులు

కామేపల్లి: బాలబాలికల సంరక్షణకు కృషి చేద్దామని మండల ప్రత్యేకాధికారి మధుసూదన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు, చట్టపరంగా దత్తత తీసుకోవడం వంటి విషయాలపై వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నామని, ఆడపిల్లల రక్షణపై స్వరక్ష ప్రోగ్రామ్‌ను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్షయ వ్యాధిపై గ్రామాల్లో ముమ్మరంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు సోని, ప్రేమా, లీన, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఐసీడీఎస్ సీడీపీఓ దయామణి, ఎంఈఓ వెంకట్, ఎస్సై సాయికుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి శిరీష, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

- **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

ఖమ్మంవన్‌టౌన్/రఘునాథపాలెం: నగరంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ఆత్మకమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారిలు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాలకు చెందిన 55మంది లబ్ధిదారులకు రూ.5,91,500 విలువైన చెక్కులను అందించారు. ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్ది మల్లారెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, బెల్లం శ్రీను, వనవాసం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, జడల నగేష్‌గౌడ్, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు. అలాగే రఘునాథపాలెం మండలం చిమ్మపూడిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చినవెంకటేశ్వర్లు అందించారు. కాంగ్రెస్ నేతలు పాపయ్య, దీప్లా, పూర్ణ, కరుణాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- **రైతులకు బోదెల సెట్లు..**

నేలకొండపల్లి: సీడీసీ ద్వారా చెరుకు యాంత్రీకరణలో భాగంగా శుక్రవారం రైతులకు బోదెల సెట్లను మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ వై.కోటయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీల కొరతను అధిగమించేందుకు 10 మందిరైతులకు బోదెల సెట్లు అందించినట్లు తెలిపారు. అనంతరం చెరుకు తోటలో అంతర పంట సాగు చేసిన ఇద్దరు రైతులకు ప్రోత్సాహకంగా రూ.5 వేల చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కేన్ కమిషనర్ రవీందర్ రావు, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, డైరెక్టర్లు గుడిమళ్ల మధు, కృష్ణారావు, మాజీ సీడీసీ అధ్యక్షుడు యాసా విష్ణువర్ధన్‌రెడ్డి, నెల్లూరి లీలాప్రసాద్, కేన్ హెడ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

- **పోస్టల్ బీమా చెక్కు..**

నేలకొండపల్లి: మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామానికి చెందిన చెవుల తిరపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె పోస్టల్ శాఖలో బీమా కలిగి ఉండడంతో రూ.1.23 లక్షల విలువైన చెక్కును శుక్రవారం మృతురాలి భర్త శ్రీనుకు తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ పడాల శ్రీనివాస్ అందించారు. కార్యక్రమంలో ఎంఓలు నాగేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, పోస్ట్ మాస్టర్లు అనూష, సుచిత, తదితరులు పాల్గొన్నారు.

- **ప్రసాద సామగ్రి..**

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్రప్రసాద్ ఆధ్వర్యాన నగరంలోని 37వ డివిజన్‌లో విశ్వావసునామ నూతన సంవత్సర ప్రసాద సామగ్రిని శుక్రవారం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు చేతుల మీదుగా ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. దేశం కోసం, ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం వీరభద్రప్రసాద్ మాట్లాడగా.. కార్యక్రమంలో నెల్లూరు కోటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, రుద్ర ప్రదీప్, బోయినపల్లి చంద్రశేఖర్, మంద సరస్వతి, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, వసుమతి సంతోష్ పాల్గొన్నారు.

సన్మానాలు..

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల గోవాలో జరిగిన నేషనల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మెరిట్ సర్టిఫికెట్ సాధించిన రిటైర్డ్ డీఎస్పీ కేదాసు నరసయ్యను ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజెన్స్ సంఘం అధ్యక్షుడు వెలిగేటి చంద్రమోహన్ శుక్రవారం ఖమ్మం కార్యాలయంలో సత్కరించారు. సభ్యులు ఆర్.రవీంద్రరావు, గుడిమళ్ల సూర్యప్రకాశ్, సాధినేని జనార్ధన్‌రావు, జెల్లా వెంకటేశ్వర్లు, మూలగుండ్ల శ్రీహరి, రాఘవయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

- **ఉద్యాన యంత్రాంగానికి..**



మధుసూదన్‌ను సన్మానిస్తున్న అధికారులు, ఉద్యోగులు

ఖమ్మంవ్యవసాయం: పథకాలను సకాలంలో పూర్తి చేసిన ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారులు, ఉద్యోగులకు గుర్తింపు లభించింది. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉద్యాన శాఖ కార్యాలయంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవీ మధుసూదన్ ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఉద్యోగులంతా మధుసూదన్‌ను సన్మానించారు. సన్మానం పొందిన వారిలో పట్టు పరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు, ఉద్యాన అధికారులు, సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, గురునారాయణ, ఖలీల్‌పాషా, సిలార్, జహీర్ తదితరులు ఉన్నారు.

ఫైనంపల్లిని ఆదర్శ సొసైటీగా నిలపాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

నేలకొండపల్లి: జిల్లాలోనే ఫైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఆదర్శ సొసైటీగా నిలిపేందుకు రైతులంతా సహకరించాలని సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు కోసం గొర్రెలు, గేదెలతో పాటు ఇతరత్రా వ్యాపారాల కోసం రుణాలు మంజూరు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుతో పాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీను, డైరెక్టర్లు విజయభాస్కర్, వెంకట్రామయ్య, బాలాజీ, సామేల్, నాగేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, గండు శ్రీను, సీఈఓ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుమట్టితో భూసారం మెరుగు



మట్టి తరలించే పనులను ప్రారంభిస్తున్న చైర్మన్లు

రఘునాథపాలెం: చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు తమ పంట పొలాలకు తరలించి భూసారాన్ని పెంచుకోవాలని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతురావు, ఖమ్మం ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన వెంకటేశ్వర్లు రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని బూడిదంపాడు చెరువులో పూడికతీత పనులను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ మట్టి తరలింపునకు రెండు జేసీబీలు ఏర్పాటు చేశారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుకు పంట రాబడి, ఆదాయం పెంచాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాంకుడోత్ దీప్లా, దిరిశాల నాగేశ్వరరావు, నరిసింహారావు, చోహాన్, తదితరులు పాల్గొన్నారు.